ప్రజాజ్యోతి
కరీంనగర్
రాజన్న సిరిసిల్ల, జగిత్యాల, పెద్దపల్లి
సోమవారం 1, జూన్ 2026 www.prajajyothinews.com పేజీలు :10

# ఉద్యోగం రావడంలేదని క్రిమిసంహారక మందు సేవించి యువకుడి ఆత్మహత్య

కాల్వశ్రీరాంపూర్ మే 31 ప్రజా జ్యోతి



కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని .పెగడపల్లి గ్రామానికి చెందిన సాయిరాం24 బీటెక్ చదివాడు. ఉద్యోగం కోసం ప్రయత్నిస్తున్నాడు. ఉద్యోగం రాకపోవడంతో జీవితం పై విరక్తి చెంది శనివారం రోజున క్రిమి సంహారక మందు సేవించాడు. అది గమనించిన కుటుంబీకులు, చికిత్స నిమిత్తం.కరీంనగర్లో గల ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చేర్పించారు. చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి ఆదివారం రోజున మృతి చెందాడు. మృతుడి తండ్రి రమేష్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయ గ పోలీసులు కేసు నమోదు చేసి శవాన్ని పోస్టార్టం నిమిత్తం సుల్తానాబాద్ ఆసుపత్రికి తరలించినట్లు పోలీసులు తెలిపారు.



# రైతు వేదికలు.. వసతులు లేక అవస్థలు,?

ఎండపల్లి, మే 31,ప్రజా జ్యోతి రైతుల సౌకర్యార్థం జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం లోని కొన్ని గ్రామాల్లో నిర్మించిన,రైతు వేదికల్లో పలు సమస్యలు వేధిస్తున్నా పట్టించుకునే వారే కరువయ్యారు. కనీసం తాగడానికి నీరు లేక, మరుగుదొడ్లు వినియోగంలోకి రాక అన్నదాతల పాట్లు అన్నీఇన్నీకావు. క్లష్టర్ పరిధిలో నిర్వహించే సమావేశాలకు వచ్చి తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని వివిధ గ్రామాల రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అన్నదాతల సౌలభ్యం కోసం గత ప్రభుత్వం రైతు వేదికలు ఏర్పాటు చేసింది. చాలా రైతు వేదికలు గ్రామాలకు దూరంగా ఉండడంతో నీటి సరఫరా లేక ఇబ్బందులు తప్పడంలేదు. మండల వ్యాప్తంగా మహిళ ఏఈఓలు ఎక్కువగా ఉండడంతో వారు అనేక ఇబ్బందులు పడుతున్నారు. నీటి వసతి లేక.. మరుగుదొడ్డి ,ఉన్న వాటి తలుపులు పగిలి పోయి వాటికి రక్షణ లేక నిరుపయోగంగా మారాయి.

# ట్రిపుల్ ఐటీలో భూపతిపూర్ విద్యార్థుల ప్రతిభ



రాయికల్, మే 31 (ప్రజా జ్యోతి) రాయికల్ మండలం భూపతిపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ఐదుగురు విద్యార్థులు ట్రిపుల్ ఐటీ లో సీట్లు సాధించి పాఠశాల, గ్రామానికి గర్వకారణంగా నిలిచారు. న్యాతగిరి సంజన, మామిడిపెల్లి సరస్వతి, ఆయేషా, ధనరేకుల గంగోత్రి, ధోనిపాల రాజదీపక్‌లు ట్రిపుల్ ఐటీకి ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయురాలు వెంకటరమణి తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను ప్రధానోపాధ్యాయురాలు, ఉపాధ్యాయులు అభినందించారు. అంకితభావంతో పనిచేస్తూ భూపతిపూర్ ప్రభుత్వ పాఠశాలను జిల్లా స్థాయిలో ఉత్తమ ఫలితాలు సాధించేలా తీర్చిదిద్దిన ఉపాధ్యాయుల సేవలను సర్పంచ్ గుర్రం భావన మహేందర్ గౌడ్,

# అగ్నివీర్‌కు ఎంపికైన యువకుడికి అభినందనలు

**ధర్మారం,మే31 (ప్రజాజ్యోతి న్యూస్) :**పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం దొంగతుర్తి గ్రామానికి చెందిన కాల్వ అనిల్ భారత సైన్యంలో ప్రతిష్టాత్మకమైన అగ్నివీర్ పథకం కింద ఎంపిక కావడంతో గ్రామంలో ఆనంద వాతావరణం నెలకొంది. గ్రామానికి చెందిన యువకుడు దేశ సేవకు అడుగుపెట్టడం పట్ల గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, యువకులు మరియు గ్రామ పెద్దలు కాల్వ అనిల్‌ను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. కష్టపడి సాధన



# వేములవాడ పట్టణాభివృద్ధికి సమగ్ర ప్రణాళికతో ముందుకు సాగుతున్నాం

## – రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్
## – రోడ్డు వెడల్పు పనులు పరిశీలించిన విప్



వేములవాడ,మే,31:ప్రజాజ్యోతి.వేములవాడ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో తీసుకెళ్లడమే ప్రభుత్వ లక్ష్యమని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. ఆదివారం వేములవాడ పట్టణంలో రాజన్న ఆలయం ముందు జరుగుతున్న రోడ్డు వెడల్పు పనులను పరిశీలించారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజన్న ఆలయ అభివృద్ధిలో భాగంగా వేములవాడ పట్టణ అభివృద్ధికి కూడా సమాన

# చివరి ఆయకట్టు వరకు నీరందించేందుకు పూడికతీత పనులు



20 లక్షల రూపాయలతో
ఎల్లమ్మ కాలువ ఆధునీకరణ
. పార్టీలకతీతంగా అభివృద్ధి
. రైతులకు సాగునీరు అందించడంలో
రాజీ పడే ప్రసక్తే లేదు..
కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వం..
ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట
విజయరమణ రావు

# వడ్లు కొనమని అడిగితే కేసులు పెట్టిస్తారా..?

## – కబర్దార్ మేడిపల్లి సత్యం

**–రైతుల మీద కోపం వద్దు.. బిఆర్ఎస్ నాయకులమీద ఉన్న కోపం తో రైతులను బలి చెయ్యద్దు**

**– నారాయణపూర్ రైతులను కాదు రిమైండ్ చేసేది వాళ్ళకి బదులు నన్ను రిమైండ్ చెయ్యండి**

**మాజీ ఎమ్మెల్యే సుంకే రవి శంకర్**



**చొప్పదండి, మే 31 (ప్రజాజ్యోతి):** రైతులు తమ ధాన్యం కొనుగోలు ఎప్పుడు చేస్తారని ప్రశ్నించినందుకే వారిపై కేసులు నమోదు చేయడం అన్యాయమని మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. గంగాధర ఎస్ఐ వంశీకృష్ణతో జరిగిన సంభాషణలో రైతులపై నమోదైన కేసుల విషయంలో తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తూ, వడ్లు కొనుగోలు చేయాలని అడిగిన రైతులను నేరస్తులుగా చూడటం సరైంది కాదన్నారు. ఈ సందర్భంగా ఎస్ఐ సమక్షంలోనే సీపీతో మాట్లాడినట్లు సుంకే రవిశంకర్ తెలిపారు. రైతులపై నమోదైన కేసుల విషయంలో స్పందించిన సీపీ, పూర్తి స్థాయిలో విచారణ జరిపి రైతులకు ఇబ్బంది కలగకుండా చూస్తామని, రిమాండ్ వరకు వెళ్లకుండా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు వెల్లడించారు. రైతులు కలెక్టర్, సీపీ, ఎమ్మెల్యే సమక్షంలో ధాన్యం కొనుగోలు ఎప్పుడు జరుగుతుందని అడిగినందుకే కేసులు నమోదు చేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని పేర్కొన్నారు. రైతులు ఇచ్చిన ఫిర్యాదులపైనా సమానంగా విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని, చట్టం అందరికీ ఒకే విధంగా ఉండాలని కోరారు. రాష్ట్రవ్యాప్తంగా ధాన్యం కొనుగోలు సమస్య తీవ్రంగా ఉన్న సమయంలో రైతులపై కేసులు పెట్టడం ప్రభుత్వానికి చెడ్డ పేరు తీసుకువస్తుందని హెచ్చరించారు. రైతులను వేధించే చర్యలు కొనసాగితే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని, అవసరమైతే కలెక్టరేట్ ముట్టడి వంటి కార్యక్రమాలు చేపడతామని స్పష్టం చేశారు. "వడ్లు కొనమని అడిగితే కేసులు పెడతారా? రైతులపై నమోదైన కేసులను వెంటనే ఎత్తివేయాలి. ప్రజల సమస్యలు పరిష్కరించాల్సింది పోయి ప్రశ్నించిన వారిపై కేసులు పెట్టడం సరికాదు. కబర్దార్ మేడిపల్లి సత్యం" అంటూ సుంకే రవిశంకర్ హెచ్చరించారు.

# వేములవాడ మున్సిపల్ కౌన్సిల్ చారిత్రాత్మక నిర్ణయంపై కార్మిక లోకం హర్షం

**203 మంది మున్సిపల్ కార్మికులకు రూ. 5 లక్షల ప్రమాద బీమా, ఈఎస్ఐ సౌకర్యం**

**ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, చైర్మన్ పుల్కం రాజులకు మున్సిపల్ కార్మికుల కృతజ్ఞతలు.. వారికీ రుణపడి ఉంటామని భావోద్వేగం**



**వేములవాడ,మే.31:ప్రజాజ్యోతి.** వేములవాడ మున్సిపాలిటీలో పనిచేస్తున్న కార్మికుల జీవితాల్లో మున్సిపల్ కౌన్సిల్ తీసుకున్న నిర్ణయం సరికొత్త వెలుగులు నింపింది. శనివారం జరిగిన మున్సిపల్ సాధారణ సమావేశంలో 203 మంది మున్సిపల్ కార్మికులకు ఈఎస్ఐ కార్డులతో పాటు రూ. 5 లక్షల ప్రమాద బీమా కల్పించేందుకు పాలకవర్గం ఏకగ్రీవంగా తీర్మానం చేసింది. కార్మికుల చిరకాల డిమాండ్‌ను పరిష్కరిస్తూ చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్నందుకు ఆదివారం తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయూ అనుబంధం) ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం ఎదుట ఘనంగా కృతజ్ఞతా సభ నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు, వైస్ చైర్మన్ నరాల శేఖర్, మున్సిపల్ కమిషనర్, కౌన్సిలర్లకు మరియు కోఆప్షన్ సభ్యులు యూనియన్ నాయకులు, కార్మికులు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర కోశాధికారి గుర్రం అశోక్ మాట్లాడుతూ, నిత్యం ప్రాణాలను పణంగా పెట్టి పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచే కార్మికుల సామాజిక భద్రతను గుర్తించి, కౌన్సిల్ సమావేశంలో ఏకగ్రీవంగా ప్రమాద బీమా తీర్మానం ఆమోదించడం అభినందనీయమన్నారు. కార్మికుల ఆవేదనను గుర్తించి ప్రత్యేక చొరవ తీసుకున్న స్థానిక శాసనసభ్యులు ఆది శ్రీనివాస్, మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజులకు కార్మిక లోకం ఎల్లప్పుడూ రుణపడి ఉంటుందని పేర్కొన్నారు. గత ముప్పై ఏళ్లుగా ఎంతో మంది నాయకులను చూసినా, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే తమ శ్రమకు అసలైన గుర్తింపు, భద్రత లభించాయని కార్మికులు భావిస్తున్నట్లు తెలిపారు. అనంతరం కార్మికులు భావోద్వేగంతో మాట్లాడుతూ, నిత్యం తెల్లవారుజామున నాలుగు గంటల నుంచే లేచి వేములవాడ పట్టణాన్ని, రాజరాజేశ్వర స్వామి ఆలయ పరిసరాలను తమ సొంత ఇల్లుగా భావించి శుభ్రం చేస్తున్నామని గుర్తుచేసుకున్నారు. మురికి కాలువల్లో చేతులు పెట్టి పనిచేసే తమకు రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు గానీ, అనారోగ్యం పాలైనప్పుడు గానీ కుటుంబాల పరిస్థితి ఏంటనే ఆందోళన నిత్యం వెంటాడేదని ఆవేదన వ్యక్తం చేశారు. నిన్నటి రోజు కౌన్సిల్ ఏర్పాటు చేసిన రూ. 5 లక్షల ప్రమాద బీమా కేవలం కాగితం ముక్క కాదని, తమ పేద ఇళ్లల్లో వెలిగిన దీపమని కొనియాడారు. భవిష్యత్తులో తమకు ఏ ప్రమాదం జరిగినా తమ పిల్లలు అనాథలు కాకుండా, కుటుంబాలు రోడ్డున పడకుండా కాపాడే పెద్ద దిక్కును పాలకవర్గం ఏర్పాటు చేసిందని హర్షం వ్యక్తం చేశారు. తమపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా, ఒంట్లో ప్రాణం ఉన్నంత వం-కు వేములవాడ పట్టణాన్ని మరింత అద్భుతంగా, పరిశుభ్రంగా తీర్చిదిద్దుతామని కార్మికులు స్పష్టం చేశారు. ఈ కృతజ్ఞతా కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు సరిపెల్లి నరేష్, నాయకులు ముంజ రమేష్, బొట్టు శ్రీనివాసు, సావనపల్లి శ్రీనివాసు, పందుల మల్లేశం, డ్రైవర్ల యూనియన్ నాయకులు ముప్పిడి తిరుపతి, ఎడ్ల బాలు, బొడ్డు శ్రీనివాసు, చింతల అనిల్, మహిళా నాయకురాళ్లు గాజుల వజ్రమ్మ, పుప్పాల మమత, పెంట గట్టవ్వ, వావిలాల రాధ, తోట శంకరవ్వ, వావిలాల లక్ష్మితో పాటు వందలాది మంది మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు.

# ట్రిబుల్ ఐటీ సీట్లు సాధించిన జడ్పిహెచ్ఎస్ విద్యార్థినులు




**చొప్పదండి, మే 31 (ప్రజాజ్యోతి):** చొప్పదండి జెడ్ పి హెచ్ ఎస్ (బాలికలు) విద్యార్థినిలు ఐదుగురు ట్రిబుల్ ఐటీ బాసరలో ప్రస్తుత విద్యా సంవత్సరంలో సీట్లు సాధించినట్లు ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ తెలిపారు. శెట్టిపల్లి సింధు ( 567 మార్కులు) ,అమిరిశెట్టి భవ్యశ్రీ (565), రంగు లక్ష్మీప్రసన్న (565), అడిగొప్పుల రక్షిత (563) ,భూమల రక్షిత (561) ట్రిబుల్ ఐటీ లో అడ్మిషన్లు పొందారు. సీట్లు సాధించిన విద్యార్థినిలను హెచ్ఎం శ్రీనివాస్ ,స్కూల్ అసిస్టెంట్ తిరుపతి అభినందించారు.

# వేములవాడ మునిసిపల్ కమిషనర్ కు సన్మానం చేసిన బీజేపీ కౌన్సిల్లర్లు



**వేములవాడ,మే,31:ప్రజాజ్యోతి** వేములవాడ మున్సిపాల్ కు బదిలి పై వచ్చిన నూతన కమిషనర్ లోకేశ్ ను బీజేపీ కౌన్సెలర్ లు కుమ్మరి శంకర్ వంగల శ్రీనివాస్ మామిండ్ల అమర్య లక్ష్మి రాజం కొండ్లపు చిన్నముత్యం మైలారం శ్రీనివాస్ రే గులరేణుకశనివారం రోజునమున్సిపల్కార్యాలయంలోఘనంగాసన్మానించిశుభాకాంక్షలుతెలిపారు.

# రేణిగుంటలో ఉచిత వైద్య శిబిరం



**తిమ్మాపూర్,మే 31 (ప్రజాజ్యోతి) :**-కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం రేణికుంట గ్రామంలో టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఉచిత ఛాతీ ఎక్స్ రే స్క్రీనింగ్ శిబిరం ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ ఎలుక ఆంజనేయులు ఆధ్వర్యంలో గ్రామ ప్రజలకు ఆరోగ్య సేవలు అందించారు. శిబిరంలో సుమారు డెబ్బై మంది గ్రామస్తులకు ఛాతీ ఎక్స్‌రే పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. టీబీ వ్యాధిని ప్రారంభ దశలోనే గుర్తించి చికిత్స అందించడం ద్వారా వ్యాధి వ్యాప్తిని అరికట్టవచ్చని వైద్య సిబ్బంది ప్రజలకు అవగాహన కల్పించారు. గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడం పట్ల సర్పంచ్ ఎలుక ఆంజనేయులు సంతోషం వ్యక్తం చేశారు. గ్రామ ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ఇలాంటి కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతాయని ఆయన తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ ఎలుక అంజనేయులు వార్డు సభ్యులు వైద్యురాలు డాక్టర్ జవేరియా ఇమ్రోజ్,ఏఎన్ఎం పద్మ,ఆశా కార్యకర్తలు,ఎలుక విజయలక్ష్మి,శ్వేత,కర్ర అరుణ పద్మ,టీబీ సూపర్వైజర్ సదయ్య, టీబీ ముక్త్ భారత్ అభియాన్ బృందము గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పత్రికేయుల సేవలకు అన్నపూర్ణ అమ్మ ఫౌండేషన్ ఘన సన్మానం





**ముస్తాబాద్, మే 31( ప్రజా జ్యోతి ):** ముస్తాబాద్ మండలం గూడెం గ్రామంలోని ఉమామహేశ్వర గార్డెన్స్‌లో అన్నపూర్ణ అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పత్రికేయులకు ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ సభ్యులు మాట్లాడుతూ సమాజంలో సేవా భావాన్ని పెంపొందించడం తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. "ప్రార్థించే పెదవులకన్నా సాయం చేసే చేతులు మిన్న" అనే సందేశంతో వృద్ధులు, అనాథలు, నిరుపేదలకు అండగా నిలుస్తూ వారి ఆకలి తీర్చేందుకు నిరంతరం కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. సమాజంలోని సమస్యలను వెలుగులోకి తీసుకువస్తూ ప్రజలకు నిష్పాక్షిక సమాచారాన్ని అందిస్తున్న పత్రికేయుల సేవలు ఎంతో అభినందనీయమని కొనియాడారు. ప్రజలకు, పాలకులకు మధ్య వారధిగా నిలుస్తున్న పత్రికేయుల కృషిని గుర్తిస్తూ ఈ సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. అనంతరం పత్రికేయులను శాలువాలు, జ్ఞాపికలతో ఘనంగా సత్కరించి భోజన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు కుర్ర సావిత్రి, బొప్ప విజయలక్ష్మి, బొప్ప పద్మలత, పిల్లలమర్రి విజయ, మద్దివేని స్వరూప, సుజాత అబ్బటి, బొప్ప రమ్య, బొప్ప స్వరూపతో పాటు పత్రికేయులు, ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## చెక్కపల్లి లో ఘనంగా పోచమ్మ బోనాలు





**వేములవాడ,మే,31:ప్రజాజ్యోతి.** వేములవాడ రూరల్ మండలం చెక్కపల్లి గ్రామంలో ఆదివారం పోచమ్మ బోనాల వేడుకలు ఘనంగా, భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. గ్రామంలోని రెడ్డి, కాపు సంఘం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా సార్గమ్మ అమ్మవారి విగ్రహాలను ప్రతిష్ఠాపన చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామ మహిళలు సంప్రదాయ వేషధారణలో, డప్పు చప్పుళ్ల నడుమ నెత్తిన బోనాలతో ఊరేగింపుగా పోచమ్మ ఆలయానికి బయలుదేరారు. భక్తులు అమ్మవారికి నైవేద్యాలు సమర్పించి, కొబ్బరికాయలు కొట్టి తమ మొక్కులు తీర్చుకున్నారు. గ్రామంలో వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండాలని, ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారిని గ్రామ ప్రజలు కోరుకున్నారు . ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అడ్డిక లక్ష్మీ శ్రీనివాస్ రెడ్డి. గ్రామ పెద్దలుగ్రామప్రజలు కులసంఘాల సభ్యులు మహిళలు. తదితరులు ఉన్నారు

## కాలేశ్వరం 9వ ప్యాకేజీ పనులను పరిశీలించిన బిజెపి నాయకులు



**గంభీరావుపేట మే31 ( ప్రజా జ్యోతి,);** కాలేశ్వరం 9వ ప్యాకేజీ బట్టల చెరువు పనులను పరిశీలించిన బిజెపి నాయకులు ఈ సందర్భంగా మండల అధ్యక్షులు కోడె రమేశ్ ఆదివారం రోజున మాట్లాడుతూ,,కాలేశ్వరం 11వ ప్యాకేజీ పనులు పూర్తిచేసుకుని మధ్య మానేరు నుండి మల్లన్న సాగర్ కు నీటిని తరలిస్తా ఉంటే సిరిసిల్ల నియోజకవర్గ మాజీ మంత్రి ప్రస్తుత ఎమ్మెల్యే కేటి రామారావు గారి అసమర్థత వల్ల కాలేశ్వరం 9వ ప్యాకేజీ పనులు అర్ధాంతరంగా పనులు నిలిచిపోయాయి అన్నారు. కెసిఆర్ నదులకు నడక నేర్పిన నాయకుడు అయితే మరి ఎమ్మెల్యే కేటీ రామారావు మీరు దేనికి నడక నేర్పారో తెలుపాలని అని ప్రశ్నించారు. ఇప్పటివరకు కాలేశ్వరం 9వ ప్యాకేజ్ పనులకు వెయ్యి కోట్లకు పైన ఖర్చు అయినా ఏ ఒక్కనాడు కూడా రివ్యూ నిర్వహించని అసమర్థపు ఎమ్మెల్యే అన్నారు. కేటి రామారావు గారికి రైతులు పైన, ప్రజలు పైన ఏమాత్రం గౌరవం లేని వ్యక్తి అని కేటి రామారావు సిరిసిల్ల ఎమ్మెల్యే నీ అని మరిచి రాష్ట్రం మీద పడి కారు కూతలు కూస్తూ పబ్బం గడుపుతున్నాడని అన్నారు. కాలేశ్వరం తొమ్మిదవ ప్యాకేజీ పనులు పూర్తి చెయ్యలేని వ్యక్తి సిరిసిల్ల నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉండని వ్యక్తి రైతులకు, ప్రజలకు క్షమాపణ చెప్పి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. మరియు ప్రస్తుత కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికలకు ముందు వచ్చి తొమ్మిదవ ప్యాకేజీ పనులు పూర్తి చేస్తామని మాట ఇచ్చి ప్రజల కోసం చేపట్టిన ఈ ప్రాజెక్ట్‌ను పూర్తి చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం పాలైన ప్రభుత్వం, బాధ్యతను గాలికి వదిలేసి పనులను పట్టించుకోకపోవడం సిగ్గుచేటు అన్నారు. ఇప్పటివరకు తట్టెడు మట్టిని తీయక పోవడం కాంగ్రెస్ ప్రజాపాలనకు నిదర్శనం అన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం మేల్కొని 9వ ప్యాకేజీ పనులు పూర్తి చేసి ప్రజ లకు తాగు , సాగు నీటి ఎద్దడి లేకుండా చూడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు నర్సింలు డాక్టర్ సత్యనారాయణ సర్వోత్తమ్ దేవేందర్ యాదవ్ తిరుపతి శ్రీనివాస్ గౌడ్ శ్రీనివాస్ చారి దేవా గౌడ్ బాలయ్య పూల్యా నాయక్ స్వామి దేవేందర్ నాయక్ సత్యం నవీన్ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## వేములవాడ పట్టణాభివృద్ధికి సమగ్ర ప్రణాళికతో ముందుకు సాగుతున్నాం

### – రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్
### – రోడ్డు వెడల్పు పనులు పరిశీలించిన విప్



**వేములవాడ,మే,31:ప్రజాజ్యోతి.** వేములవాడ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో తీసుకెళ్లడమే ప్రభుత్వ లక్ష్యమని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. ఆదివారం వేములవాడ పట్టణంలో రాజన్న ఆలయం ముందు జరుగుతున్న రోడ్డు వెడల్పు పనులను పరిశీలించారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజన్న ఆలయ అభివృద్ధిలో భాగంగా వేములవాడ పట్టణ అభివృద్ధికి కూడా సమాన ప్రాధాన్యం ఇస్తూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, జిల్లా ఇన్చార్జి మంత్రులు, దేవదాయ శాఖ జిల్లా మంత్రుల సహకారంతో పనులను వేగవంతం చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు. రాజన్న ఆలయంలో సుమారు రూ. 150 కోట్లతో అభివృద్ధి పనులు శరవేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు. అందులో భాగంగా ఆలయం ముందు నుంచి బ్రిడ్జి వరకు 80 ఫీట్ల రోడ్డు విస్తరణ పనులు చేపట్టినట్లు చెప్పారు. నిర్వాసితులు, దుకాణదారులు, పట్టణ పెద్దలు, ప్రజాప్రతినిధుల సహకారంతో ఈ పనులు ముందుకు సాగుతున్నాయని వెల్లడించారు. ఈ రోడ్డుకు సంబంధించి సుమారు రూ. 6. 50 కోట్ల అంచనా వ్యయంతో పనులు ముమ్మరంగా జరుగుతున్నాయనీ, కాంట్రాక్టర్ త్వరితగతిన పనులు పూర్తి చేసి అప్పగిస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. త్వరితగతిన తారు రోడ్డు నిర్మాణం పూర్తిచేయాలని అధికారులను, కాంట్రాక్టర్లను ఆదేశించినట్లు పేర్కొన్నారు. వేములవాడ పట్టణంలో బ్యూటిఫికేషన్ పనుల కోసం రూ. 2. 60 కోట్లతో చర్యలు తీసుకున్నామని, సెంట్రల్ లైటింగ్ సిస్టం పనులు కూడా వేగంగా జరుగుతున్నాయని తెలిపారు. వనమహోత్సవం సందర్భంగా రాజన్న ఆలయానికి వచ్చే భక్తులకు ఆధ్యాత్మిక వాతావరణాన్ని ప్రతిబింబించేలా ప్రత్యేక మొక్కలు నాటాలని నిర్ణయించినట్లు చెప్పారు. అలాగే అన్నదాన సత్రం పనులు రూ. 35 కోట్లతో కొనసాగుతున్నాయని, భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా బీమేశ్వర ఆలయాన్ని రూ. 6 కోట్లతో ఆధునికరించినట్లు తెలిపారు. రాజన్న ఆలయ అభివృద్ధి పూర్తయ్యే వరకు భక్తుల సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి పెట్టామని అన్నారు. బద్ది పోచమ్మ ఆలయం వద్ద కూడా పనులు వేగంగా జరుగుతున్నాయని, అక్కడి నిర్వాసితులకు సెటర్లు ఏర్పాటు చేసే పనులు త్వరలో పూర్తవుతాయని తెలిపారు. వేములవాడను ఆలయ అభివృద్ధితో పాటు పట్టణ సౌందర్యీకరణ, మౌలిక వసతుల పరంగా మరింత ముందుకు తీసుకెళ్లేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారుఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు, వైస్ చైర్మన్ నరాల శేఖర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కనికరపు రాకేష్, మాజీ పట్టణ అధ్యక్షుడు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్, కౌన్సిలర్లు కొండా శేఖర్, అన్నారపు శ్రీనివాస్, కొక్కుల బాలకృష్ణ , తోటరాజు, నాయకులు కూరగాయల కొమురయ్య, సాగరం వెంకటస్వామి, సిరిగిరి శ్రీకాంత్, నాగరాజు ,తోట లహరి, పులి రాంబాబు, అనిల్, నాగుల విష్ణు, తదితరులు పాల్గొన్నారు

## అప్పన్నపేటలో ముదిరాజ్ సంఘం నూతన కమిటీ సభ్యులకు సన్మానం



**పెద్దపల్లి ప్రతినిధి మే 31 ప్రజా జ్యోతి;** మండలంలోని అప్పన్నపేట గ్రామంలో ఇటీవల ఏకగ్రీవంగా ఎన్నికైన ముదిరాజ్ సంఘం నూతన కమిటీ సభ్యులను గ్రామ సర్పంచ్ ఆరె సంతోష్ కుమార్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో సంఘం నూతన అధ్యక్షుడు పిడుగు లింగయ్య, ఉపాధ్యక్షుడు కుమారస్వామి, కోశాధికారి పిడుగు శ్రీనివాస్‌తో పాటు కమిటీ సభ్యులకు శాలువాలు కప్పి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఆరె సంతోష్ కుమార్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధితో పాటు సామాజిక ఐక్యతకు కుల సంఘాలు కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. ముదిరాజ్ సంఘం నూతన కమిటీ గ్రామ ప్రజల సంక్షేమం కోసం కృషి చేయాలని ఆకాంక్షించారు. నూతన కమిటీ సభ్యులు తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ సంఘ అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తామని తెలిపారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ముదిరాజ్ సంఘ సభ్యులు, యువకులు పాల్గొన్నారు.

# తెలంగాణ రక్షణ సమితి జెండా గద్దె పూజ

## జిల్లా ఇన్చార్జ్ అబ్దుల్ మజీద్



ఎల్లారెడ్డిపేట మే 31 (ప్రజా జ్యోతి )ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో ఆదివారం రోజు తెలంగాణ రక్షణ సమితి ఆధ్వర్యంలో జెండా గద్దెకు పూజ నిర్వహించారు. వివిధ గ్రామాల నుంచి కార్యకర్తలు నాయకులు ఎల్లారెడ్డిపేటలోని సాయిబాబా కమాన్ పక్కన జండా గద్దెకు భూమి పూజ నిర్వహించిన జిల్లా ఇన్చార్జి అబ్దుల్ మాజీ ఆధ్వర్యంలో తెలంగాణ రక్షణ సమితి ఆధ్వర్యంలో కవితక్క ఎన్పీడీసీఎల్ పై రెడ్ డిస్పెల్ ఏర్పాటు చేయడం పైన తెలంగాణ ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ శుక్రవారం ఎర్రగడ్డలో సంస్థ కార్యాలయంలో నిర్వహించిన పబ్లిక్ హియరింగ్లో కవిత రైతుల పక్షాన నిలబడి ఖండిస్తూ రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి రైతులకు మంచి చేసే ఆలోచన ఉంటే ఆరు నెలలుగా ఈ విషయాన్ని ఎందుకు దాచి ఉంచాలో చెప్పాలని ప్రభుత్వాన్ని ఎండ కట్టారు పోరాటాన్ని ప్రశంసించదగ్గ విషయంగా ప్రజా సమస్యలను జెండా పండుగ కార్యక్రమంలో భూమి పూజ నిర్వహించిన జిల్లా ఇన్చార్జి మజీద్ సిరిసిల్ల జ ఇన్చార్జి గుంటుక సంపత్, పూస వేణు, కదిరి భాస్కర్ గౌడ్ ,శ్రీనివాసరెడ్డి, బాయికాడ ఆంజనేయులు, సాయి జావీద్, లింగం లింబాద్రి, అశోక్, పొందుర్తి ఉమేష్,లాల్ మహమ్మద్ ,శంకర్, బాబా సిరిసిల్ల నాయకులకు కుసుమ విష్ణు ,సురేష్ ,పల్లె బాలయ్య ,తంగళ్ళపల్లి నాయకులు చెరుకుపల్లి శైలజ ,కలికోట దేవేందర్, దేవేంద్ర ,ముస్తాబాద్ మండల నాయకులు ఎడ్ల రమేష్ ,మార్వాడి దేవరాజు, బోల్గం సంధ్య, వేములవాడ నాయకులు పాల్గొన్నారు.

# పేకాట ఆడుతున్న 8 మంది జూదరుల అరెస్ట్

## రూ.53 వేల స్వాధీనం



**కరీంనగర్ క్రైం,మే 31,ప్రజాజ్యోతి:** కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని తీగల గుట్టపల్లి గ్రామం సరస్వతి నగర్ శివారులో నిర్వహిస్తున్న పేకాట స్థావరంపై ఆదివారం పోలీసులు దాడి చేసి 8 మంది జూదరులను అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి రూ. 53 వేల నగదును స్వాధీనం చేసుకున్నారు. కరీంనగర్ రూరల్ పోలీస్ ఇన్స్పెక్టర్ నిరంజన్ రెడ్డి అందించిన సమాచారం మేరకు సరస్వతి నగర్ శివారులో విశ్వసనీయ సమాచారం ఆధారంగా పోలీసులు దాడి నిర్వహించగా ముగ్గురు ముక్కల పేకాట ఆడుతూ 8 మంది వ్యక్తులు పట్టుబడ్డారు. అరెస్టైన వారిలో తన్నీరు శ్రీను, ఒర్సు సందీప్, తన్నీరు శేషయ్య, పొట్లపాటి అబ్రహం, వల్లెపు రవి, కుంచాల నాగేంద్రబాబు, వల్లెపు పుల్లరాజు, పుల్లపు వెంకటరావు ఉన్నారు. వీరు గత కొన్ని సంవత్సరాల క్రితం ప్రకాశం జిల్లా నుంచి కరీంనగర్కు వచ్చి సరస్వతి నగర్లో నివాసం ఉంటూ భవన నిర్మాణ కాంట్రాక్టు పనులు చేస్తూ జీవనం సాగిస్తున్నట్లు తెలిపారు. పట్టుబడిన వారిని పోలీస్ స్టేషన్కు తరలించి కేసు నమోదు చేసి తదుపరి చర్యల నిమిత్తం కోర్టుకు పంపనున్నట్లు సీఐ వెల్లడించారు. ఈ దాడిలో ఎస్ఐ లక్ష్మారెడ్డితో పాటు కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# 2002-03 లో పదవ తరగతి పూర్వ విద్యార్థుల సమ్మేళనం



**తంగళ్ళపల్లి మే31(ప్రజా జ్యోతి)** తంగళ్ళపల్లి మండలం తాడూరు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తాడురు ఆవరణలో 2002-03 లో పదవ తరగతి బ్యాచ్ కు చెందిన పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించడం జరిగింది. ముందుగా సరస్వతి శ్లోకం తో ప్రారంభించడం జరిగింది. తదనంతరం ఒక్కొక్కరుగా వారి వారి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు ఇందులో పాల్గొన్న ఉపాధ్యాయులు. రిటైర్డ్ పీజీ హెడ్మాస్టర్ మోతే దేవి రెడ్డి,మద్దికుంట లక్ష్మణ్ మాట్లాడుతూ వారు చేసినటువంటి సేవలు నెమరు వేసుకున్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోనే మొట్టమొదటిసారిగా గోరుముద్ద కార్యక్రమాన్ని ఈ పాఠశాలలో 2002లోనే ప్రారంభించడం జరిగింది అని తెలియచేశారు అదేవిధంగా గ్రామస్తుల సహకారంతోటి కన్నబిడ్డకు పురిటి గడ్డ సన్మానం కూడా పెద్ద ఎత్తున గ్రామంలోనీ వారు వివిధ రంగాల్లో పనిచేస్తున్నటువంటి వారికి సన్మాన కార్యక్రమం చేయడం జరుగుతూ వచ్చిందని గుర్తు చేసుకున్నారు అమ్మాయిలు తంగళ్ళపల్లి వరకు నడిచి వెళ్లలేక పాఠశాల చదువు మాని వేస్తున్నారని ఇక్కడ యుపిఎస్ గా ఉన్నటువంటి పాఠశాలను హైస్కూల్ గా మార్చడం జరిగిందని తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో పూర్వ ప్రధానోపాధ్యాయులు మద్దికుంట లక్ష్మణ్,మోతే దేవిరెడ్డి ప్రస్తుత ప్రధానోపాధ్యాయులు బూర రవీందర్ మరియు ఉపాధ్యాయులు రవీందర్ రెడ్డి,బోయన్న గారి నారాయణ,కలకుంట్ల రాజేశ్వర్ రావు,సిద్ధంశెట్టి శ్రీనివాస్,పిల్లి ధర్మయ్య,గుర్రం అంజయ్యల ఆఫీస్ సబార్డినేట్ గా పనిచేసిన నర్సయ్య,చంద్రమ్మ లను పూర్వ విద్యార్థులు సన్మానం చేసి జ్ఞాపికలు అందజేశారు. గోగు నాగరాజు,మమత,సుకన్య,నగునూరి శేఖర్,గుర్రం జీవిత,ముదారి వనిత జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# బడిబాట కార్యక్రమంతో విద్యార్థుల చేరికలకు ఊతం



**ధర్మారం,మే31(ప్రజాజ్యోతి న్యూస్):** పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం పత్తిపాక గ్రామంలో ఆదివారం ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు నూతి మల్లన్న ఆధ్వర్యంలో "బడిబాట" కార్యక్రమ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రతి ఇంటిని సందర్శించిన ఉపాధ్యాయ బృందం, ప్రభుత్వ పాఠశాలల్లో అందుతున్న నాణ్యమైన విద్య, ప్రభుత్వం కల్పిస్తున్న మౌలిక వసతులు,మధ్యాహ్న భోజనం, ఉచిత పాఠ్యపుస్తకాలు,యూని ఫాంలు, విద్యార్థి కిట్లు, అల్పాహార పథకం వంటి సౌకర్యాల గురించి తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ప్రధానోపాధ్యాయులు నూతి మల్లన్న మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి అవసరమైన అన్ని సదుపాయాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ప్రస్తుతం ముగ్గురు విద్యార్థులు పాఠశాలలో చేరేందుకు సిద్ధంగా ఉన్నారని, రానున్న విద్యా సంవత్సరంలో మరింత మంది విద్యార్థులను ప్రభుత్వ బడుల్లో చేర్పించేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి గ్రామస్తులందరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు కాంపెల్లి తిరుపతి,లంక వేణు,కాంపెల్లి రజిత,ఎదుల్ల రమ్య,మందాల లావణ్య తదితరులు పాల్గొన్నారు. గ్రామంలో బడిబాట కార్యక్రమానికి మంచి స్పందన లభించినట్లు ఉపాధ్యాయులు తెలిపారు.

# అగ్నివీర్కు ఎంపికైన యువకుడికి అభినందనలు



**ధర్మారం,మే31(ప్రజాజ్యోతి న్యూస్):** పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం దొంగతుర్తి గ్రామానికి చెందిన కాల్వ అనిల్ భారత సైన్యంలో ప్రతిష్టాత్మకమైన అగ్నివీర్ పథకం కింద ఎంపిక కావడంతో గ్రామంలో ఆనంద వాతావరణం నెలకొంది. గ్రామానికి చెందిన యువకుడు దేశ సేవకు అడుగు పెట్టడం పట్ల గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, యువకులు మరియు గ్రామ పెద్దలు కాల్వ అనిల్ను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. కష్టపడి సాధన చేసి అగ్నివీర్గా ఎంపిక కావడం గ్రామ యువతకు ఆదర్శమని కొనియాడారు. దేశ రక్షణ కోసం సేవలు అందించే అవకాశం రావడం గొప్ప గౌరవమని పేర్కొన్నారు. సర్పంచ్ మాట్లాడుతూ, గ్రామ యువకులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకొని క్రమశిక్షణతో ముందుకు సాగితే మరిన్ని విజయాలు సాధించవచ్చని అన్నారు. కాల్వ అనిల్ సాధించిన విజయం దొంగతుర్తి గ్రామానికి గర్వకారణమని తెలిపారు. యువత క్రీడలు, విద్యతో పాటు రక్షణ రంగంలో కూడా రాణించాలని సూచించారు. అనిల్ సాధించిన విజయం తమకు స్ఫూర్తిదాయకమని, భవిష్యత్తులో మరింత మంది యువకులు సైన్యం,పోలీసు తదితర సేవా రంగాల్లో చేరేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్,ఉపసర్పంచ్, వార్డు సభ్యులు,యువకులు,గ్రామ పెద్దలు గ్రామస్థులు పాల్గొని కాల్వ అనిల్ ను అభినందించారు. దేశ సేవలో ఉత్తమంగా రాణించి గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

# నేతాజీయూత్ ఆధ్వర్యంలో ప్లాస్టిక్ వినియోగం అవగాహన సదస్సు



**తిమ్మాపూర్,మే 31 (ప్రజాజ్యోతి ) :-** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం మహాత్మా నగర్ గ్రామంలో ఆదివారం నేతాజీ యూత్ ఆధ్వర్యంలో ప్లాస్టిక్ నిషేధంపై అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ప్లాస్టిక్ వ్యర్థాలు భూమి, నీరు అలాగే గాలిని కలుషితం చేయడంతో పాటు పశువులు, పక్షులు ఇతర జీవులకు కూడా ప్రమాదకరంగా మారుతున్నాయి. ఈ నేపథ్యంలో మహాత్మనగర్ గ్రామంలో మహాత్మనగర్ నేతాజీ యూత్ ఆధ్వర్యంలో ప్లాస్టిక్ నిషేధంపై అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా అడిచెర్ల సత్యనారాయణ తన వంతు సహాయంగా 200 స్టీల్ ప్లేట్లను అందజేసి ప్లాస్టిక్‌కు ప్రత్యామ్నాయంగా పర్యావరణ హిత వస్తువుల వినియోగాన్ని ప్రోత్సహించారు. అలాగే మరికొందరు దాతలు కూడా ముందుకు వచ్చి సహకారం అందించారు. భవిష్యత్తులో మరింత మంది గ్రామస్తులు, దాతలు భాగస్వాములు అయితే మహాత్మనగర్‌ను పూర్తిస్థాయి ప్లాస్టిక్ నిషేధ గ్రామంగా తీర్చిదిద్దవచ్చని నిర్వాహకులు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నేతాజీ యూత్ సభ్యులు , సర్పంచ్ పొన్నాల సంపత్, ఉపసర్పంచ్ కేతిరెడ్డి ఎల్లారెడ్డి, వార్డ్ సభ్యులు సభ్యులు గంగరాజం, అడిచెర్ల కనకమల్లు, ప్రజలు కేతిరెడ్డి సింగారెడ్డి, అడిచెర్ల తిరుపతి, మడుపు శ్రీనివాస్ రెడ్డి, అడిచెర్ల సత్యనారాయణ, ఎడ్ల అంజిరెడ్డి, నేదునూరి మల్లయ్య, ఈగ మార్కండేయ, కేతిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ప్రజలు అధికసంఖ్యలో పాల్గొన్నారు

# చివరి ఆయకట్టు వరకు నీరందించేందుకు పూడికతీత పనులు

## 20 లక్షల రూపాయలతో ఎల్లమ్మ కాలువ ఆధునీకరణ

## . పార్టీలకతీతంగా అభివృద్ధి

## . రైతులకు సాగునీరు అందించడంలో రాజీ పడే ప్రసక్తే లేదు..

## కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వం..

## ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు



**పెద్దపల్లి ప్రతినిధి మే 31 ప్రజా జ్యోతి;** రైతుల పొలాలకు చివరి ఆయకట్టు వరకు నీరందించేందుకు ఎల్లమ్మ కాలువ పూడికతీత పనులు చేపడుతున్నట్లు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరామరాజు అన్నారు. ఆదివారం మండలంలోని గర్రెపల్లి, బొంతకుంటపల్లి, రంగంపల్లి, కోమండ్లపల్లి గ్రామంలోని రైతులకు ఎల్లమ్మ కాలువ ద్వారా చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందించేందుకు 20 లక్షల రూపాయలతో కూడికతీత పనిలను ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ, ఎల్లమ్మ కాల్వ కూడిపోయి కబ్జాకి పాల్పడిన రైతులను సైతం ఉపేక్షించేది లేదన్నారు. 15 నుండి 20 సంవత్సరాలుగా కాలువ కూడుకుపోయి వేలాది ఎకరాలలో రైతుల పంటలు ఎండిపోతున్నాయని దీనిని పట్టించుకున్న నాయకులే లేరని తెలిపారు. బొంతకుంటపల్లి సర్పంచ్ రైతులతో వచ్చి తమ దృష్టికి తీసుకువచ్చారని తక్షణమే స్పందించి రైతులు ఇబ్బందులకు గురి కావద్దని సంకల్పంతో 20 లక్షల రూపాయలు మంజూరు కు కృషి చేసి పనులు ప్రారంభించామన్నారు. రానున్న రోజుల్లో మరో 10 నుండి 15 లక్షల రూపాయలు అయినా అందిస్తానని పూర్తిస్థాయిలో కాలువను ఆధునికరించాలని అన్నారు. వర్షాలు కురియుగముందే రెండు మూడు జెసిబిలను ఏర్పాటు చేసి ఐదు కిలోమీటర్ల పొడవున ఉన్న కాలువ పనులు త్వరితగతిన చేపట్టాలని సూచించారు. అవసరమైతే రెవెన్యూ,ఎస్సారెస్పీ అధికారులు, పోలీసుల సహకారంతో పనులు చేపట్టాలని ఎవరిని ఉపేక్షించేది లేదని అన్నారు. రైతులు తమ రక్తపు చుక్కలను చెమట చుక్కలుగా మార్చి ఆరుగాలం శ్రమించి పంటను పండిస్తున్నారని అలాంటి రైతన్నలకు పార్టీలకు అతీతంగా అందరం సహకరించాలని అభివృద్ధిలో అందరం భాగస్వాములు కావాలని సూచించారు. రైతులకు సాగునీటి సరఫరా చేసే విషయంలో ఒక్కరిద్దరూ అడ్డుకుంటే ఉపేక్షించేది లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. సాగునీటి కాలువలను ఎల్లవేళలా పరిరక్షిస్తాం అని కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే రైతు ప్రభుత్వం అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు, పలు గ్రామాల సర్పంచ్ లు, ఉపసర్పంచ్ కాంగ్రెస్ పార్టీ, నాయకులు, కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# రైతు వేదికలు, వసతులు లేక అవస్థలు,?

## – మౌలిక వసతులు కల్పించాలని కోరుతున్న రైతులు, స్థానికులు,



ఎండపల్లి, మే 31,ప్రజా జ్యోతి రైతుల సౌకర్యార్థం జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం లోని కొన్ని గ్రామాల్లో నిర్మించిన,రైతు వేదికల్లో పలు సమస్యలు వేధిస్తున్నా పట్టించుకునే వారే కరువయ్యా రు. కనీసం తాగడానికి నీరు లేక, మరుగుదొడ్లు వినియోగంలోకి రాక అన్నదాతల పాట్లు అన్నీఇన్నీకావు. క్లస్టర్ పరిధిలో నిర్వహించే సమావేశాలకు వచ్చి తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని వివిధ గ్రామాల రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అన్నదాతల సౌలభ్యం కోసం గత ప్రభుత్వం రైతు వేదికలు ఏర్పాటు చేసింది. చాలా రైతు వేదికలు గ్రామాలకు దూరంగా ఉండడంతో నీటి సరఫరా లేక ఇబ్బందులు తప్పడంలేదు. మండల వ్యాప్తంగా మహిళ ఏఈఓలు ఎక్కువగా ఉండడంతో వారు అనేక ఇబ్బందులు పడుతున్నారు. నీటి వసతి లేక.. మరుగుదొడ్డి ,ఉన్న వాటి తలుపులు పగిలి పోయి వాటికి రక్షణ లేక నిరుపయోగంగా మారాయి. రైతు వేదికలకు తాగునీటి సమస్య .అలాగే వీటి నిర్వహణ , మరుగుదొడ్డి నిర్వహణ లాంటి సమస్య లతో స్వాగతం పలుకుతున్న యి,.అలాగే కొన్ని రైతు వేదికల్లో చుట్టూ ప్రహరి నిర్మించక పోవడం వల్ల, మందు బాబులకు అడ్డా లుగా మారుతున్న ప్రదేశా లు చూస్తూనే ఉన్నాం, ఇకనైనా ప్రభుత్వం ఉన్నతాధికారులు స్పందించి, రైతు వేదికలలో కావలసిన మౌలిక సదుపాయాలు కల్పించాలని రైతులు స్థానికులు కోరుతున్నారు,

**మండల వ్యవసాయాధికారి మహేష్,**

రైతు వేదికలో సమస్యలపై , మౌలిక సదుపాయాలపై ప్రభుత్వం,ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి నివేదిస్తాం,

# అక్రమ ఇసుక రవాణా చేస్తున్న రెండు ట్రాక్టర్ల పట్టివేత




**కరీంనగర్ క్రైం,మే 31,ప్రజాజ్యోతి:** కరీంనగర్ రూరల్ పోలీసుల తనిఖీల్లో అక్రమ ఇసుక రవాణా చేస్తున్న రెండు ట్రాక్టర్లను పట్టుకొని సీజ్ చేశారు. కిసాన్ నగర్‌కు చెందిన నీరుకుల్లా అనిల్ కుమార్, పెద్దపల్లి గ్రామానికి చెందిన దాసరి వినయ్‌లు ఆదివారం మానేరు వాగు నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తుండగా మొగ్దుంపూర్, బహదూర్ ఖాన్‌పేట్ గ్రామాల వద్ద పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. నిందితులపై కేసులు నమోదు చేసి కోర్టుకు తరలించినట్లు కరీంనగర్ రూరల్ సీఐ ఏ. నిరంజన్ రెడ్డి తెలిపారు. అక్రమ ఇసుక రవాణాపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు,

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తరలింపును ఖండిస్తూ నిరసన,?

## నేటి ప్రారంభోత్సవాన్ని అడ్డుకుంటామని హెచ్చరిక ?



**ఎండపల్లి, మే 31,ప్రజా జ్యోతి** మండల కేంద్రంలోని ఎండపల్లి గ్రామానికి మంజూరైన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సమీప గ్రామం రాజారాంపల్లికి తరలింపును ఖండిస్తూ గ్రామ సర్పంచ్, మారం సునీత, గ్రామస్తులు ఆధ్వర్యంలో, కరీంనగర్ రాయపట్నం రహదారి పై రాస్తారోకో చేపట్టారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మండల కేంద్రమైన మా ఎండపల్లిగ్రామానికి ఇంతవరకు ఏ ప్రభుత్వ కార్యాలయాలు మంజూరు చేయకపోయినా ఇప్పుడు మంజూరైన ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని ప్రభుత్వం మంత్రి అడ్లూరీ లక్ష్మణ్ కుమార్ ఏకపక్ష వైఖరిని ఖండిస్తూ నిరసన చేపట్టారు,స్థానికంగా ఉన్న గ్రామస్తులు పెద్దలు, సంఘాలు కలిసి సంతకాల సేకరణ చేపట్టి, తరలింపును వ్యతిరేకిస్తూ గతంలోనే ప్రజావాణిలో జగిత్యాల జిల్లా కలెక్టర్ కి ,ప్రస్తుత సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరీ లక్ష్మణ్ కుమార్ కు వినతి పత్రం అందజేయడం జరిగిందని, మండల కేంద్రం ఏర్పడడానికి అప్పటి ముఖ్యమంత్రి కే చంద్రశేఖర రావు, మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, ప్రజా ప్రతినిధులు గ్రామస్తులు, ఎంతో కష్టపడి, మండలం ఏర్పాటు చేసుకోవడం జరిగిందని, మండల కేంద్రంలో ఏర్పాటు కాబోయే ఏ కార్యాలయం అయినా ఏర్పాటు చేయాలని అలాగే ప్రస్తుతం మండల కేంద్రమైన ఎండపల్లి గ్రామానికి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మంజూరి చేయడం జరిగిందని,తీరా ఇప్పుడు ఉన్న ప్రస్తుత సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరీ లక్ష్మణ్ కుమార్,రాజారాంపల్లికి తరలించడం భావ్యం కాదని, మా గ్రామానికి మంజూరైన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మా గ్రామంలోనే ప్రారంభించాలని,విన్నవిస్తున్నామని,అలా కాదని రేపు రాజారాంపల్లి లో ప్రారంభోత్సవానికి మంత్రి విచ్చేసి,ప్రారంభిస్తే దానిని అడ్డుకుంటామని హెచ్చరించారు, ఈ కార్యక్రమంలో గ్రామస్తులు ,భారీగా మహిళలు హాజరయ్యారు,

